## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక



తెలంగాణ - శ్రీ ప్రస్థానం




Call : 8522022029, 9491628386



కర్నూలు సంపుటి : 03 సంచిక : 337 మంగళవారం, 05-03-2024 పేజీలు :04 వెల:రూ.2.00


## ఎన్‌టిపిసికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది: రేవంత్



హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆదిలాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో రేవంత్ మీడియాతో మాట్లాడారు. విభజన చట్ట ప్రకారం తెలంగాణలో నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం నిర్ణయాలతో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందని, ఎన్‌టిపిసికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. కేంద్రంతో ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్నారు. కంటోన్మెంట్ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేయడంతో మోడీకి రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. దేశం ఐదు ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ చేరడంలో హైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తుందని, మూసీ నది అభివృద్ధికి కేంద్రం సహకరించాలని రేవంత్ కోరారు.

## దేశ ముఖచిత్రాన్ని మార్చిన ప్రధాని మోడీ

### ఆదిలాబాద్ సభలో కిషన్ రెడ్డి

ఆదిలాబాద్,మార్చి4 ఆదిలాబాద్‌లో బీజేపీ నిర్వహించిన సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లలో దేశ ముఖచిత్రాన్ని ప్రధాని మోదీ మార్చేశారిన అన్నారు. అభివృద్ధిక ఇదేశాన్ని నమూనాగా నిలిపారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి బీజేపీకి 17 సీట్లు రావాలి. కేసీఆర్ పార్టీ నిన్నటి పార్టీ. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేసే పరిస్థితి లేదు. కుటుంబ, అవినీతి పాలనను కేసీఆర్ తెలంగాణ ప్రజలపై రుద్దారని మండిపడ్డారు. ఆర్థిక వ్యవస్థ బలపడితే దేశంపై విశ్వాసం పెరుగుతుంది. పేదలు, దళితుల అభివృద్ధికి కేంద్రం అనేక చర్యలు చేపట్టింది.



వచ్చే పదేళ్లలో భారత్ అభివృద్ధిపరంగా మరింత ముందుకెళ్తుంది. కేంద్రం తీసుకున్న చర్యలతో దేశవ్యాప్తంగా 25కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. ఇప్పటికే తెలంగాణలో ప్రధాని మోదీ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. పలు ప్రాజెక్ట్‌లను ప్రారంభించారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లకు గాను ఇప్పటికే 9 మంది అభ్యర్థులను బీజేపీ నాయకత్వం ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని సభలు పార్టీ యంత్రాగానికి మరింత ఊపు తెస్తాయని బీజేపీ నేతలు భావిస్తున్నారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ పర్యటనల నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు.ఎస్పీజీ భద్రతా వలయంలో ఏరోడ్రం, ఇందిర ప్రియదర్శిని స్టేడియంలు చేరాయి. రెండువేల మంది భద్రతతో రక్షణ వలయం ఏర్పాటు చేశారు. రాజకీయ వేదికపైకి వెళ్లి బహిరంగ సభలో మోడీ ప్రసంగించారు. ఇందులో కిషన్‌రెడ్డితో పావిటు ఒకరిద్దరు కేంద్ర మంత్రులు, పార్టీ నేతలు బండి సంజయ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఆదిలాబాద్‌లో పార్టీ వేదికపైకి చేరుకున్న ప్రధాని మోడీకి కిషన్ రెడ్డి, బండి సంజయ్, సోయం బాపూరావ్, నలుగురు ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

## ఇస్రో చీఫ్ సోమనాథ్‌కు క్యాన్సర్.. ఆదిత్య ఎల్-1 ప్రయోగం రోజే నిర్ధారణ

హైదరాబాద్ ,భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో చీఫ్ సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. ఆదిత్య-ఎల్ 1 లాంచ్ రోజున తనకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయినట్లు ఇస్రో చీఫ్ తెలిపారు.తార్మాక్ మీడియా హౌస్‌కి ఇచ్చిన మలయాళ ఇంటర్వ్యూలో ఇస్రో చీఫ్ సోమనాథ్ మాట్లాడుతూ.. చంద్రయాన్-3 మిషన్ ప్రయోగ సమయంలో కొన్ని ఆరోగ్య సమస్యలు



తలెత్తాయని సోమనాథ్ తెలిపారు. అయితే, ఆ సమయంలో క్యాన్సర్ ఉందనే విషయం తనకు స్పష్టంగా తెలియదని, దాని గురించి స్పష్టమైన అవగాహన కూడా లేదని చెప్పుకొచ్చారు. ఆదిత్య ఎల్-1 మిషన్ ప్రయోగించిన రోజు ఉదయం వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పారు. అప్పుడే క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని వివరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహోద్యోగులు షాక్‌కు గురైనట్లు సోమనాథ్ చెప్పుకొచ్చారు.ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సూచించినట్లు చెప్పారు.

# విద్యుత్ రంగ.లో స్వావలంబన ప్రధాని నరేంద్ర మోడీ

హైదరాబాద్ఆదిలాబాద్ లో 56,000 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన అనేక అభివృద్ధి ప్రాజెక్టుల నుప్రారంభించి, దేశ ప్రజల కుఅంకితం చేయడం తో పాటు శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రివిద్యుత్తు రంగం లో దేశవ్యాప్తం గా అనేక ప్రాజెక్టులను ప్రధాన మంత్రి దేశ ప్రజల కు అంకితం చేయడం తో పాటు శంకుస్థాపన చేశారు.ఏడు ప్రాజెక్టుల ను ప్రారంభించడం తో పాటు పవర్ గ్రిడ్కార్పొరేశన్ ఆఫ్ ఇండియా కు చెందిన ఒక ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారునవీకరణ యోగ్య శక్తి కి సంబంధించిన అనేక ప్రాజెక్టులను దేశ ప్రజల కు అంకితం ఇవ్వడం తో పాటు శంకుస్థాపన చేశారువివిధ రైలు మరియు రోడ్డు ప్రాజెక్టుల ను దేశ ప్రజల కుఅంకితం చేయడం తో పాటు శంకుస్థాపన చేశారు"తెలంగాణ ప్రజలయొక్క అభివృద్ధి ప్రధానమైనకలల ను నెరవేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలు గాను సమర్థన ను అందిస్తోంది""రాష్ట్రాల ను అభివృద్ధిచేయడం ద్వారా దేశం యొక్క అభివృద్ధి ని సాధించాలనే మంత్రం తో వేం ముందుకుసాగిపోతున్నాం""భారతదేశంలోఆర్థిక వ్యవస్థ అధిక వృద్ధి రేటు ను నమోదు చేయడాన్ని గురించి ప్రపంచ దేశాల లోచర్చించుకొంటున్నారు""మా దృష్టి లోఅభివృద్ధి సాధన అంటే అది నిరుపేదలు, దళితులు, ఆదివాసులు, వెనుకబడిన వర్గాలవారు మరియు నిరాదరణ కు గురి అయినప్రజల కు అభివృద్ధి ఫలాల ను అందించడమే"అనిప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 56,000 కోట్ల రూపాయలకు పైగా విలువ కలిగిన అనేక అభివృద్ధి ప్రాజెక్టుల ను తెలంగాణ లోని ఆదిలాబాద్ లో ఈ రోజు న ప్రారంభించడం, దేశ ప్రజల కు అంకితం చేయడం లతో పాటు, శంకుస్థాపన కూడా జరిపారు.సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఒక్క తెలంగాణ కే కాకుండా, యావత్తు దేశాని కి సంబంధించిన అభివృద్ధి ప్రధానమైన ప్రాజెక్టుల కు ఆదిలాబాద్ గడ్డ సాక్షి గా ఉందన్నారు. ఈ రోజు న 56,000 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన 30 కి పైగా అభివృద్ధి ప్రాజెక్టుల ను దేశ ప్రజల కు అంకితం చేయడం గాని, లేదా వాటి కి సంబంధించిన శంకుస్థాపనలు గాని ఈ రోజు న జరుగుతూ ఉండడమే దీనికి కారణం అని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టుల లో రాష్ట్రం లో శక్తి, పర్యావరణ మైత్రీపూర్వకమైనటువంటి స్థిరాభివృద్ధి ప్రాజెక్టుల కు తోడు రహదారి సంధానం ప్రముఖం గా ఉన్న ప్రాజెక్టులు భాగం గా ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్రం.. ఈ రెండు దాదాపు గా పది సంవత్సరాల ను పూర్తి చేసుకొన్నాయి అని ప్రధాన మంత్రి చెప్పారు. రాష్ట్ర పౌరులు కన్న కలల ను పండించుకోవడం కోసం అవసరమైన అన్ని విధాల సహాయాన్ని ప్రభుత్వం సమకూర్చుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రోజు న సైతం 800 మెగావాట్ సామర్థ్యం కలిగినటువంటి ఎన్ టిపిసి రెండో యూనిటు ను ప్రారంభించడం జరిగింది; ఇది తెలంగాణ లో విద్యుచ్ఛక్తి ఉత్పాదన ను మరింత గా పెంచుతుంది అని ప్రధాన మంత్రి తెలిపారు. అంబారి - ఆదిలాబాద్ - పీంపల్ ఖోటీ రైలు మార్గాల విద్యుతీకరణ పూర్తి అయిన సంగతి ని మరియు ఆదిలాబాద్, బేలా ఇంకా ములుగు లలో రెండు




ప్రధానమైనటువంటి జాతీయ రాజమార్గ ప్రాజెక్టుల కు శంకుస్థాపన జరిగిన సంగతి ని కూడా ఆయన ప్రస్తావించారు. ఈ రోజు న చేపడుతున్న ఆధునిక రైలు ప్రాజెక్టులు మరియు రహదారి ప్రాజెక్టులు తెలంగాణ తో పాటు, యావత్తు ప్రాంతం యొక్క అభివృద్ధి కి జోరును అందిస్తాయి; అంతేకాదు, ప్రయాణాని కి పట్టే కాలాన్ని కూడా తగ్గిస్తాయి. పర్యటన రంగాని కి ప్రోత్సాహాన్ని ఇవ్వడం ద్వారా లెక్కలేనన్ని ఉద్యోగ అవకాశాల ను కల్పిస్తాయి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్రాల ను అభివృద్ధిపరచడం ద్వారా దేశాన్ని అభివృద్ధి పథం లోకి తీసుకు పోవాలి అనేదే మంత్రం గా ఉంది అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. ఒక చక్కని ఆర్థిక వ్యవస్థ ద్వారా దేశం పట్ల నమ్మకం వృద్ధి చెందుతుంది, మరి రాష్ట్రాలు పెట్టుబడిని అందుకోవడం వల్ల అది కూడా లాభపడుతాయి అని ఆయన అన్నారు. గడచిన మూడు నెలల కాలం లో 8.4 శాతం మేరకు వృద్ధి చెందిన ఒకే ఒక ప్రధాన ఆర్థిక వ్యవస్థ గా భారతదేశం ఉన్నందువల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థ యొక్క అధిక వృద్ధి రేటు ను గురించి ప్రపంచం లో పలు దేశాలు మాట్లాడుకొంటున్నాయి అని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. "ఈ విధమైన వేగం తో భారతదేశం ప్రపంచం లో మూడో అతి పెద్దదైనటువంటి ఆర్థిక వ్యవస్థ గా నిలువ కలుగుతుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. దీనికి అర్థం ఏమిటి అంటే, తెలంగాణ యొక్క ఆర్థిక వ్యవస్థ సైతం అధిక వృద్ధి ని నమోదు చేస్తుంది అనేదే అని ఆయన వివరించారు.తెలంగాణ వంటి ప్రాంతాల పట్ల ఇంతకు ముందు నిర్లక్ష్యం జరిగిన విషయాన్ని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, గడచిన 10 సంవత్సరాల లో పరిపాలన లో క్రొత్త పంథాల ను అనుసరించిన సంగతి ని ప్రముఖం గా ప్రకటించారు. గత పదేళ్ళ లో రాష్ట్రం యొక్క అభివృద్ధి కి అధికం గా కేటాయింపులు జరిగాయన్న విషయాన్ని గురించి ప్రధాన మంత్రి తెలియజేస్తూ, "మా దృష్టి లో అభివృద్ధి ని సాధించడం అంటే అది నిరుపేదల , దళితుల, ఆదివాసీల వెనుకబడిన వర్గాల మరియు నిరాదరణకు గురి అయిన వర్గాల ప్రజల కు అభివృద్ధి ఫలాల ను అందించడమే" అని ప్రధాన మంత్రి అన్నారు. 25 కోట్ల మంది కి పైగా ప్రజలు పేదరికం నుండి బయటకు వచ్చారు అని, మరి దీని కి గాను ఖ్యాతి ని పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకే ఇవ్వవలసి ఉంటుంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఆ తరహా ప్రచార ఉద్యమాల ను రాబోయే అయిదు సంవత్సరాల లో మరింత ఎక్కవ గా అమలు పరచడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారుఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర గవర్నరుడాక్టర్ తమిళిసై సౌందరరాజన్, తెలంగాణ యొక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి లతో పాటు ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో కేటీఆర్ కీలక భేటీ..

హైదరాబాద్,మార్చి 4 ,తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికలకు సంబంధించి కార్యాచరణపై చర్చించారు. రానున్న లోక్‌సభ, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలపై చర్చించారు. ఇప్పటికే ఒక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నోటిఫికేషన్ విడుదలైంది. సోమవారం నుంచి నామినేషన్లు ప్రారంభమైన



నేపథ్యంలో ఎన్నికల కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ స్థానంతో పాటు నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానంలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఉమ్మడి జిల్లా నేతలతో కేటీఆర్ చర్చించారు.ఒకటి రెండు రోజుల్లోనే ఈ రెండు పార్లమెంట్ నియోజకవర్గాలపై పార్టీ అధినేత కేసీఆర్ విస్తృతస్థాయి సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఎమ్మెల్సీతో పాటు లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన పరిస్థితులను కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తామని భేటీలో నేతలు చెప్పారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు ఈ రెండు లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయ అవకాశాలు బలంగా ఉన్నాయని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు నేతలు హాజరయ్యారు.

## మహిళా సంక్షేమం మా లక్ష్యం

### మహిళలకు అండగా అనేక పథకాలు
### మంత్రి సీతక్క వెల్లడి




హైదరాబాద్,మార్చి 4 : తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ, సంరక్షణ పథకాలు అద్భుతంగా అమలవుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఉచిత బస్సు, 500కే గ్యాస్ పథకం, గృమజ్యోతి కింది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు భరోసాగా మారిందని మంత్రి సీతక్క అన్నారు. మహిళా రక్షణతో పాటు, వారి కోసం చేపట్టిన వివిధకార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని అధికార భావిస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, డాక్టర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలు, స్వయం సహాయక సంఘాల నాయకురాళ్లతో పాటు ప్రతిభ కలిగిన విద్యార్థినిలు, తదితర మహిళలకు గౌరవపూర్వక సన్మానం నిర్వహించాలని అనుకుంటున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లతో పాటు ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారులంతా ప్రబుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. 8న నియోజకవర్గ స్థాయిలో మహిళలతో సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నారు. ఇప్పటికే ఆర్టీసీలో ఉచిత ప్రయాణంలో మహిళలు ఆనందంగా ఉన్నారు. గ్యాస్ , గృహజ్యోతి పథకంతో మరింత ఆదరణదక్కింది

## ఘనంగా జి.ఎస్.ఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు






హైదరాబాద్, మార్చి 4, 2024భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జి.యస్.ఐ.టి.ఐ.) బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్ కార్యాలయంలో సంస్థ యొక్క 174వ స్థాపన దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, ట్రైనీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. మాథ్యూ జోసెఫ్ దేశ నిర్మాణానికి జి.ఎస్.ఐ యొక్క సహకారం గురించి వివరించారు, సంస్థను ముందుకు తీసుకెళ్లిన మునుపటి భూ శాస్త్రజ్ఞులు అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత డిమాండ్లు, సవాళ్లను ఎదుర్కోవడానికి ఖనిజ పరిశోధన రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ప్రస్తుత ఆవశ్యకమని కూడా ఆయన నొక్కి చెప్పారు. వ్యవస్థాపక దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గతాన్ని గుర్తుంచుకోవడానికి, వర్తమానం గురించి ఆలోచించడానికి, భవిష్యత్తును ప్రకాశవంతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్లోని భాష్యం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు జి.యస్.ఐ.టి.ఐ. రాక్ గార్డెన్ (రాతి తోట), మ్యూజియాన్ని సందర్శించారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాథ్యూ జోసెఫ్ విద్యార్థులతో సంభాషిస్తూ, జి.ఎస్.ఐ. చరిత్ర, కార్యకలాపాలను వివరించారు. జి.ఎస్.ఐ. శిక్షణా సంస్థ అధ్యాపకులు విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులు డ్రిల్లింగ్ రిగ్ సైట్ ని కూడా సందర్శించారు. రాక్ గార్డెన్ (రాతి తోట) వజ్రం మూలం అయినటువంటి కింబర్లైట్ శిల నమూనాలు విద్యార్థులకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అధ్యాపకులు తమ పని అనుభవాలను పంచుకుంటూ, జియాలజీ పాఠ్యాంశం గురించి మరింత తెలుసుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు భూ విజ్ఞాన శాస్త్ర రంగంలో భవిష్యత్తు అవకాశాల గురించి తెలుసుకున్నందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఆఫీసర్ ట్రైనీల సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ముగిశాయి.

# శ్రీ ప్రస్థానం

## సంపాదకీయం

## ప్రతిపక్షాలకే అవినీతి మరకలా....

స్వతంత్ర రాజ్యాంగ సంస్థలుగా ఉండాల్సిన సిబిఐ, ఇడి, ఐటి సంస్థల దాడులు, కేసులు విచారణ, అరెస్టు లు, పని విధానం ప్రస్తుతం సంచలనం కలిగిస్తున్నాయి.ప్రధానిగా మోడీ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఇడి, ఐటి దాడులు ప్రత్యర్థి రాజకీయ పార్టీలపై నిత్యకృత్యమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాదుచివరకు, న్యాయ వ్యవస్థ, చట్టసభల స్వతంత్రను సైతం అనుమానించేలా కొన్నిసంఘటనలు జరుగుతున్నాయి. దేశంలో చురుకైన ప్రత్యర్థులు అందరిపై సిబిఐ, ఇడి, ఐటి దాడులు, కేసులు నిత్యకృత్యం అయ్యాయి.ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రత్యర్థి రాజకీయ పక్షాల ప్రభావిత నేతల్ని ప్రచారానికి దూరం చేయాలన్న వ్యూహం కనిపిస్తుందని, బిజెపిపై 'ఇండియా' కూటమి ఆరోపణగా ఉంది? ఇటీవల జరిగిన సంఘటనలే తీసుకుంటే భూకుంభ కోణం పేరుతో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఇడి అరెస్టుకు ముందు ముఖ్యమంత్రిగా రాజీనామా చేయడంతో జార్ఖండ్ రాష్ట్రంలో అధికార సంక్షోభం ఏర్పడింది. జార్ఖండ్ ముక్తి మోర్చాను స్థాపించి గిరిజన ఉద్యమం ద్వారా శిబుసోరెన్ స్వతంత్రంగా జార్ఖండ్‌లో అధికారం లోనికి వచ్చారు.ఆయన కుమారుడే హేమంత్ సోరెన్. కాంగ్రెస్‌తో కలిసి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన హేమంత్ సోరెన్ బిజెపి ప్రత్యర్థిగా ప్రస్తుతం గిరిజన తిరుగుబాటు నేత పేరుతో ఉన్న బిర్సాముండా జైలులో విచారణ ఖైదీగా ఉన్నారు. ఇక ఇదే బాటలో ఎన్నికల ముందు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేసే కుట్ర జరుగుతోందని ఆప్ ఆరోపించింది. నిజంగా కేజ్రీవాల్ పరిస్థితిని బిజెపి విచారణ పేరుతో భయానకంగా మార్చింది. అవినీతికి వ్యతిరేక ఉద్యమంలో పుట్టన కేజ్రీవాల్, ఆమ్‌ఆద్మీ పార్టీని పీకల్లోతు అవినీతి కేసుల్లోకి దింపి ఆ పార్టీ రాజకీయ మార్క్‌ను బిజెపి తుడిచివేసిందనే ఆవేదన ఆప్ కార్యకర్తల్లో ఉంది. ఆప్ జాతీయ పార్టీ హోదా పొందడం, పంజాబ్ విజయం తర్వాత ఆప్ పార్టీపైన ఈ రకమైన దాడులు తీవ్రం అయ్యాయనే అనుమానం ఆ పార్టీ నేతలలో ఉంది. ఇంకా చిత్రం ఏమంటే తమ ఎంఎల్ఎలను కొనుగోలు చేసి తమ ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోందని ఆరోపించిన కేజ్రీవాల్, విద్యామంత్రి ఆతీశీలపై బిజెపి కేసుపెట్టి కేంద్రం ఆధీనంలోని పోలీసులను ముఖ్యమంత్రిని విచారించేందుకు పంపడం విశేషం.కేజ్రీవాల్ అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్న కేసు ఢిల్లీ లిక్కర్ కుంభకోణం. ఇదీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సిఫార్సుల మేరకు సిబిఐ, ఇడి చేపట్టిన కేసులే! వందకోట్ల కుంభకోణం అన్నారే కానీ ఇంత వరకు ఎలాంటి రికవరీలేదు. ఇప్పటికే ఢిల్లీ విద్యా వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఈ కేసులో ఏడాదిగా విచారణ ఖైదీగా జైలులో ఉన్నారు. దేశానికే తలమానికంగా వైద్యం ప్రజలకు చేరువ చేసిన మోహళ్ళ క్లినిక్ సృష్టి కర్త సత్యేంద్ర జైన్ ఇడి అండర్ ట్రయల్ ఖైదీగా రెండేళ్ళుగా జైలులో మగ్గుతున్నారు. ఇంకా మరీ విచిత్రం ఏమంటే ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌కు ఈ కేసులో ఎలాంటి సంబంధం లేకుండా చార్జిషీట్‌లో తన పేరు ఉచ్ఛరించారని బహిర్గతం చేసిన ఆయనకు సిబిఐ బహిరంగంగా పొరపాటు జరిగింది అని ఒప్పుకొంది. అయితే ఆయన అటు తర్వాత పార్లమెంటులో మోడీ, అమిత్ షా విదానాలు దుయ్యబట్టారు, సస్పెండ్ అయ్యారు.చివరకు లిక్కర్ కుంభకోణంలో ఉన్న ఓ అప్రూవర్ స్టేట్‌మెంట్ తీసుకుని ఎవరికైతే కేసులో పొరపాటున పేరు ఉచ్ఛరించారని ఒప్పుకున్నారో అదే కేసులో నిజంగానే చేర్చి ప్రస్తుతం విచారణ ఖైదీగా జైలు పాలయ్యారు. ఇక బీహార్‌లో బిజెపికి కొరకరాని కొయ్యగా వున్న లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం దర్యాప్తు సంస్థల వేటలో ఉండనే ఉన్నారు. ఉదాహరణకు కూటమి మారి నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా బిజెపి అండతో అధికారం చేపట్టిన మరుసటి రోజే అంతకు ముందు ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న లాలూ కుమారుడు తేజస్వి యాదవ్‌కు సిబిఐ నోటీసులు ఇచ్చింది. ఇక దేశంలో బిజెపికి వ్యతిరేకంగా వున్న కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, తమిళనాడులో ఓ మంత్రి, శివసేన నేత సంజయ్ రౌత్, మమతా బెనర్జీ, సమాజ్ వాది నేత అఖిలేశ్ యాదవ్, చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, చివరకు గుజరాత్ గిరిజన నేత వరకు ఈ సంస్థలు కేసులు మోపబడ్డవారే. ఇంతేకాదు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిన మరుక్షణమే వివేక్ వెంకటస్వామిపై సైతం దాడులు జరిగాయి.వీటన్నింటి నేపథ్యంలోనే 'ఇండియా' కూటమి కన్వీనర్ మల్లిఖార్జున ఖర్గే మోడీ మళ్ళీ గెలిస్తే ఎన్నికలనేవి ఉండవు, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లా నియంతగా సెటిల్ అవుతారని ప్రమాద హెచ్చరికగా చేశారు. అయితే ఈ కేసులన్నీ చూసినప్పుడు అధికారం అనేది అవినీతికి దగ్గరగా ఉంటుందా! అన్న అనుమానం రాక మానదు. ఇకపోతే ఇవే రాజ్యాంగ సంస్థలు అధికార పక్షం బిజెపిపై ఒక్క కేసు నమోదు కావడం లేదు. అంటే ఆ పార్టీలో అంతానీతిమంతులేనా? అదే ప్రధాని చెప్పకనే చెప్పడానికి ప్రయత్నిస్తున్న వ్యూహంగా కనిపిస్తుంది. అయితే బిజెపి లో వున్న నేతలేం పూర్తిగా నీతిమంతులా అన్న ప్రశ్నలు ఉదయిస్తాయి. గతంలో కాంగ్రెస్ నాయకుడుగా ఉండగా ప్రస్తుత అసోం ముఖ్యమంత్రి హిమంతు బిశ్వాస్ శర్మపై సరస్వతి కుంభకోణం ఉంది. ఆయన బిజెపిలో చేరి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి నీతివంతులయ్యారు? కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యెడ్యూరప్ప పై అవినీతి మరకను బిజెపి చెరిపేసింది. బిజెపి పార్టీతో సఖ్యతగా వున్న ప్రాంతీయ పార్టీలు సైతం ఎన్ని కేసులు ఉన్నా భద్రంగానే ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై చాలా కేసులు ఉన్నప్పటికీ కోర్టుకు సైతం హాజరు కావడం లేదు. కీలక సమయాల్లో బిజెపికి మద్దతు ఇచ్చి ఆయన భద్రంగానే ఉన్నారు. బిఆర్ఎస్‌పై ఎన్ని ఆరోపణలు వచ్చినా కేంద్ర పెద్దలు మోడీ, అమిత్ షా లు పలు మార్లు కెసిఆర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. కానీ ఇడి, సిబిఐ విచారణకు కేంద్రం ఆదేశించింది లేదు. కారణం ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ వ్యతిరేక పక్షంలో ఉండడమే? గతంలో మాదిరిగా మళ్లీ ఏదైనా అవసరం రావచ్చునే బిజెపి ముందు చూపు కావచ్చును. మొత్తం మీద రాజ్యాంగ సంస్థల దాడులు, కేసులు ఎన్నికల ముందు ఎవరు నీతిపరులు, ఎవరు అవినీతి పరులు? తేల్చే అవకాశం, విచారణ తంతు ఇప్పట్లో తేలే అవకాశం లేదు.

# మణిపూర్ లో మళ్లీ అలజడి

ఇంపాల్, మార్చి 4, గత ఏడాది జూన్ లో మణిపూర్ లో కుకీ, మెయితీ తెగల మధ్య జరిగిన గొడవ ఎంత దారుణానికి దారితీసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బలవంతంగా మతం మార్చుకుని.. గిరిజన ప్రాంతాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ.. తమను కేవలం మైదానాలకే పరిమితం చేశారని కుకీలపై మెయితీలు ఆరోపించడం మొదలుపెట్టారు.. మణిపూర్ లోని కొండ ప్రాంతాలను మొత్తం కుకీలు ఆక్రమించుకున్నారని విమర్శిస్తూ వారిపై దాడులకు పాల్పడ్డారు. అప్పట్లో ఇద్దరు మహిళలని నగ్నంగా ఊరేగించిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించింది..మెయితీ లకు బిజెపి అండదండలు అందిస్తోందని, అక్కడ జరుగుతున్న గొడవలకు ఆ పార్టీనే కారణమని అప్పట్లో కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మణిపూర్ వివాదం పై తీవ్ర విమర్శలు వ్యక్తమైన నేపథ్యంలో కేంద్రం అక్కడ బలగాలను మోహరించింది. గొడవలు జరగకుండా నిలుపుదల చేసింది. కొద్దిరోజుల పాటు ప్రశాంతంగా ఉన్న ఆ ప్రాంతంలో మళ్లీ అలజడి మొదలైంది.జాతీయ మీడియాలో ప్రసారమవుతున్న కథనాల ప్రకారం తమను మైదాన ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేసిన కుకీలపై మెయితీలు తిరగబడుతున్నారని తెలుస్తోంది. "మతం మార్చుకొని.. అటవీ ప్రాంతంలో తన మతానికి సంబంధించిన నిర్మాణాలు చేపట్టి.. మా సంస్కృతి సంప్రదాయాలపై విష ప్రచారం చేస్తున్నారని" ఆరోపిస్తూ మెయితీలు ఆందోళన చేస్తున్నారు. అయితే మొన్నటిదాకా ఆందోళనలతో అట్టుడికి పోయిన మణిపూర్ ఇప్పుడిప్పుడే కుదుటపడుతోందనుకుంటే.. మెయితీలు మళ్లీ తిరుగుబాటు ప్రారంభించారు. తాము పుట్టి పెరిగిన ప్రాంతంలో కుకీల పెత్తనం ఏమిటని మండిపడుతున్నారు.మెయితీల తిరుగుబాటు నేపథ్యంలో కుకీలు కూడా స్పందిస్తున్నారు. రాజ్యాంగం ప్రకారమే తాము నడుచుకుంటున్నామని, మతం పేరుతో మమ్మల్ని ఇబ్బంది పెట్టే అధికారం మెయితీలకు ఎక్కడిదని వారు ప్రశ్నిస్తున్నారు.."మేము గిరిజనులం. కొండ ప్రాంతాల్లోనే ఉంటాం.. అది మాకు రాజ్యాంగం కల్పించిన హక్కు.. అలాంటప్పుడు మా ప్రాంతంలోకి వారు ఎలా వస్తారు? మా జన సమూహం ఆరాధించే దైవాలకు మందిరాలు నిర్మిస్తే తప్పు ఎలా అవుతుంది" అంటూ కుకీలు విమర్శిస్తున్నారు.కాగా గత ఏడాది జూన్ నెలలోఅటుకుకీలు,ఇటుమెయితీలమధ్యగొడవ ప్రారంభమైంది.ఈ రెండు తెగల గొడవలోకి రాజకీయ పార్టీలు ప్రవేశించడంతో అగ్నికి ఆజ్యం తోడైనట్టయింది. దీంతో మణిపూర్ మంటల్లో చిక్కుకుంది. సుమారు మూడు నెలల వరకు ఆ రాష్ట్రంలో భద్రత దళాలు కర్ఫ్యూ విధించాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చాలా రోజుల వరకు ఆ ప్రాంతంలో ఇంటర్నెట్ కనెక్షన్ ను ప్రభుత్వం నిలుపుదల చేసింది. మళ్లీ పార్లమెంటు ఎన్నికలకు ముందు ఆ ప్రాంతంలో గొడవలు ప్రారంభమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అంటుంటే.. తమపై దాడులు చేస్తే ఊరుకోబోమని కుకీలు అంటున్నారు.. మరోవైపు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రం సహాయం కోరడంతో బలగాలను దింపే యోచనలో ఉంది. ప్రస్తుతానికి అయితే అక్కడ పరిస్థితులు నివురు గప్పిన నిప్పులాగానే ఉన్నాయని తెలుస్తోంది.

# టెక్నాలజీతో జంతువులు పరార్

అదిలాబాద్, మార్చి 4, పక్షులు, అటవి జంతువుల నుంచి పంటలకు రక్షించేందుకు రైతులకు టెక్నాలజీ సాయం అందిస్తుంది. రైతులకు సాయంగా పంటలను రక్షించేందుకు జయసంకర్ వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు నూతన పరికరం రూపొందించారు.ఒకప్పుడు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అడవి పందులు, పక్షుల నుంచి కాపాడుకోవడం రైతులకు కష్టంగా ఉండేది. ఎన్నో వ్యయ ప్రయాసాలు ఎదుర్కొని పంటలకు రక్షణ చేసేవారు రైతులు. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీ ప్రకారం పంటలను రక్షించుకునేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అఖిల భారతీయ సకశేరుక( విభాగం ఓ కొత్త పరికరం రూపొందించింది. సులువుగా పొలాల్లోకి తీసుకెళ్లడంతో పాటు పంట పొలాల్లోని ఓ చిన్న చెట్టు కొమ్మ ఉంటే చాలు దానికి వేలాడ దీసుకునేలా తయారు చేశారు. ఈ పరికరం పేరు 'ఈ కెనాన్'. సోలార్ సిస్టంద్వారా ఈ కెనాన్ పని చేస్తుంది. ఈ పరికరంలో వివిధ రకాల శబ్దాలను పొందుపరిచారు. అందులో పులులు, సింహాల గాండ్రింపులు, గన్ శబ్దం, మనుషులు, పక్షుల అరుపులతో పాటు 20 రకాల శబ్దాలతో కూడిన ఒక చిప్ ను తయారు చేసి ఇందులో ఉంచారు.ఎండలో సుమారు రెండు గంటలు ఉంటే చాలు ఆటోమేటిక్ ఛార్జ్ అవుతుంది. 12 గంటల పాటు నిరంతరం వివిధ రకాల శబ్దాలు వస్తూనే ఉంటాయి. ఉదయం పక్షులను రాకుండా చూడటంతో పాటు, రాత్రి సమయాల్లో అడవి పందుల దాడులు చేయకుండా బెదరగొట్టడానికి ఈ యంత్రం ఉపయోగపడుతోంది. 110 డెసిబుల్స్ శబ్ధం వినిపిస్తుంది. రైతులకుఅందుబాటులోకి ఉండేలా అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో రూ. 18 వేలతో ఇవి దొరుకుతున్నాయి. ఆదిలాబాద్ రైతులకు కావాలంటే కృషి విజ్ఞాన కేంద్రానికి వచ్చి తెలియజేస్తే, ఎన్ని కావాలో తెప్పిస్తామని శాస్త్రవేత్త కె.రాజశేఖర్ చెబుతున్నారు.ఆదిలాబాద్ జిల్లా జైనథ మండలం నిరాల గ్రామానికి చెందిన బొల్లు రాజుకుమార్ తన పొలంలో సోలార్ సీసీ కెమెరాను అమర్చుకున్నారు.

గతంలో రాత్రి వేళల్లో పంటలపై గుంపులుగా అడవి పందులు దాడిచేసేవి. పొలాల్లోకి దొంగలు వచ్చి మోటార్లు, వ్యవసాయ పరికరాలు చోరీ చేసేవారు. ఇలాంటి పరిస్థితులను అధిగమించేందుకు పంట పొలంలో సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. ఒక సిమ్ కార్డుతో నెట్వర్క్ ద్వారా కెమెరా ఫోను కనెక్ట్ చేశారు. తన ఫోన్ ద్వారా 360 డిగ్రీల కోణంలో కెమెరాను ఏవైపునకు కావాలంటే ఆ వైపునకు తిప్పుతూ దిక్కులను చూసేలా ఏర్పాటు చేసుకున్నారు. ప్రత్యేకంగా ఈ కెమెరా ముందుకు మనుషులు, జంతువులు, పక్షులు సైతం వస్తే అలర్ట్ చేస్తుంది. కూలీలను అప్రమత్తం చేసేలా సైరన్ శబ్ధం మోగించే సదుపాయం ఉంది. రాత్రి, పగలు పంట పొలంలో ఉండాల్సిన పనిలేదు. కూలీల పనితీరును పర్యవేక్షించవచ్చు. కూలీలతో నేరుగా మాట్లాడే సదుపాయం ఉంది. పంట పొలంలో ఎలాంటి సంఘటనలు జరిగినా ప్రత్యక్ష సాక్ష్యంగా ఈ కెమెరా ఉంటుంది. ప్రధానంగా విద్యుత్తు అవసరం లేకుండానే సౌరశక్తితో ఈ సీసీ కెమెరా పని చేస్తుంది.

# హాట్ టాపిక్ గా మాధవీలత

హైదరాబాద్, మార్చి 4 ,తెలంగాణ బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల తరువాత ఓ పేరు మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అవుతోంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానంపై ఫోకస్ చేస్తోన్న బీజేపీ.. అక్కడి నుంచి ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీపై ఓ మహిళను బరిలో నిలుపుతున్నారు. డాక్టర్ మాధవి లత ను హైదరాబాద్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయించి, ఎంఐఎం కంచుకోటను బద్ధలుకొట్టాలని బీజేపీ పెద్దలు భావిస్తున్నారు. ఓ అగ్రనేతను కాకుండా మహిళా నేత మాధవి లతకు హైదరాబాద్ స్థానం నుంచి ఛాన్స్ ఇవ్వడంతో ఎవరీమే అని చర్చ జరుగుతోంది. కొంపెల్ల మాధవీ లత కోఠిలోని మహిళా కళాశాల లో రాజనీతి శాస్త్రంలో ఎంఏ చదివారు. డాక్టర్ కొంపెల్ల మాధవీ లత విరించి హాస్పిటల్స్ చైర్‌పర్సన్ గా సేవలు అందిస్తున్నారు. ఆమె ఒక ప్రొఫెషనల్ భరతనాట్యం డాన్సర్. తన పిల్లలకు హోమ్‌స్కూల్‌కు ఎంచుకున్నట్లు ఆమె చెబుతుండేవారు. ఆమె లోపాముద్ర ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు. దాంతోపాటు మాధవీ లత లతామా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలుగా ప్రసిద్ధి. హైదరాబాద్‌లోని తన లోపాముద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాల్లో పలు ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆహార పంపిణీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా హింధూ ధర్మం, హిందూ సాంప్రదాయాలపై ఆమె మాట్లాడే మాటలు, ఇచ్చే ప్రసంగాలో ఎందరినో ఆకట్టుకున్నాయి. హైందవ సంస్కృతి, సాంప్రదాయాలపై ఆమె చేసే వ్యాఖ్యలు తరచుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఎన్‌సీసీ క్యాడెట్‌గా, క్లాసికల్ మ్యూజికల్ సింగర్‌గా సైతం మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఎంఐఎం కంచుకోట పాతబస్తీలో తరుచూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టేవారు. ప్రధాని మోదీ నాయకత్వం, బీజేపీ విధానాలకు ఆకర్షితురాలై మాధవీ లత బీజేపీలో చేరారు. పాతబస్తీలో ఏమైనా సమస్యలు వస్తే, వాటికి పరిష్కారం చూపించేవారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలకు ఆమె కౌంటర్ ఇచ్చేవారు. బీజేపీ ప్రతినిధిగా అసదుద్దీన్ విధానాలను తనదైన శైలిలో వ్యతిరేకించడంతో పార్టీ అధిష్టానం దృష్టిలో పడ్డారు. గతంలో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగిన బీజేపీ నేతలు రెండో స్థానంలో నిలిచారు కానీ విజయాన్ని మాత్రం అందుకోలేకపోయారు.

తెలంగాణలో ఎంఐఎం గెలిచే ఒక్క ఎంపీ స్థానం హైదరాబాద్. ప్రస్తుత ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ 2004 నుంచి వరుస ఎన్నికల్లో విజయం సాధిస్తున్నారు. 2009, 2014, 2019 నాలుగు వరుస లోక్ సభ ఎన్నికల్లో నెగ్గుతూ వస్తున్నారు. అసదుద్దీన్ కు ముందు ఆయన తండ్రి సలావుద్దీన్ ఒవైసీ 1984 నుంచి 2004 వరకు రెండు దశాబ్దాలపాటు పలుమార్లు ఎంపీగా గెలుపొందారు. అంటే హైదరాబాద్ సీటు 1984 నుంచి నాలుగు దశాబ్దాలుగా ఒవైసీల అడ్డా. ఈసారి ఎలాగైనా ఎంఐఎంకు చెక్ పెట్టి, విజయం సాధించాలని భావిస్తున్న బీజేపీ అధిష్టానం అనూహ్యంగా మాధవీ లతకుఛాన్స్ ఇచ్చింది.ఆస్తి ఉన్నా సాధారణ జీవితమే తనకు ఇష్టమని చెప్పే మాధవీ లత ఆధ్యాత్మిక విషయాలు, సంస్కృతి, సాంప్రదాయాలపై తన అభిప్రాయాల్ని నిర్మొహమాటంగా చెబుతుంటారు. అసదుద్దీన్ పైనే పోటీకి నిలపడంతో మాధవీ లత మరోసారి హాట్ టాపిక్ అయ్యారు.

# కత్తిమీద సాములా ఎంపిక

నిజామాబాద్, మార్చి 4 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు భారీగా పోటీ పడుతున్నా.. నిజామాబాద్ జిల్లాలో మాత్రం రెండు ప్రధాన పార్టీలకు అభ్యర్థుల ఎంపిక కత్తి మీద సాములా మారింది. స్థానికులకే ఛాన్స్ ఇవ్వాలని క్యాడర్ కోరుతుంటే.. పార్టీ అధిష్టానాలు మాత్రం పక్క జిల్లా నేతల వైపు మొగ్గు చూపుతున్నాయి. ఫలితంగా ఆ జిల్లాలో అభ్యర్థుల ఎంపిక కాస్తా.. ఇందూరు వర్సెస్ జగిత్యాలగా మారింది. ఇంతకీ ఆ రెండు ప్రధాన పార్టీలేంటి ? ఇక్కడి నుంచి బరిలో దిగనున్న అభ్యర్థులెవరు తెలుసుకుందాం రండి.నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలను అన్ని పార్టీలు ఛాలెంజ్‌గా తీసుకున్నాయి. గెలుపే లక్ష్యంగా సాగుతున్న బీజేపీ.. ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించింది. అధికార కాంగ్రెస్ నుంచి ఒక్క ఛాన్స్ అంటూ అర డజను మంది క్యూకట్టినా పార్టీ పెద్దలు మాత్రం జగిత్యాల జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నారు.నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా జీవన్‌రెడ్డి పేరు దాదాపు ఖరారు కాగా.. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అయితే.. జీవన్‌రెడ్డికి నిజామాబాద్ జిల్లాతో అనుబంధం, అక్కడి నేతలతో సఖ్యత ఉన్నా.. లోకల్ క్యాడర్ మాత్రం మరో రకంగా ఆలోచిస్తోంది. పక్క జిల్లా అభ్యర్థిని బరిలో ఉంచితే లాభం కంటే నష్టం ఎక్కువ అని భావిస్తున్న వారు.. స్థానికుల్లోనే ఒకరికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని వ్యాఖ్యానిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి ఇలా ఉంటే.. బీఆర్ఎస్‌లో సీన్ మరోలా మారింది. గతంలో నిజామాబాద్ ఎంపీగా పనిచేసిన కవిత.. ఇప్పుడు పోటీకి నో చెబుతున్నారట. ఎమ్మెల్సీగా మరో నాలుగేళ్ల పదవీ కాలం ఉండటంతో ఎంపీ బరిలో ఉండేందుకు ఆమె సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. దీంతో గెలుపు గుర్రాల అన్వేషణ ప్రారంభించిన గులాబీ పార్టీ? బీసీ నేతగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను బరిలో దింపే ఆలోచన చేసింది. జగిత్యాల జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ ఎల్.రమణను పోటీ చేయించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ రెండు పార్టీలు పక్క జిల్లాకు చెందిన ఇద్దరు నేతలను బరిలో దించాలని భావిస్తుండటంతో లోకల్ క్యాడర్‌లో కాస్త అయోమయం నెలకొంది. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా.. నిజామాబాద్ జిల్లాలో ఐదు, జగిత్యాల జిల్లాలో రెండు నియోజకవర్గాలున్నాయి.అయితే.. రెండు పార్టీలు స్థానిక నేతలను కాదని జగిత్యాల జిల్లాకు చెందిన నేతలను బరిలో దింపాలని చూస్తున్నాయి

# పనిమనిషే కిడ్నాపర్

**చేరిన రెండ్రోజులకే చిన్నారి అపహరణ**

**సిసి ఫుటేజ్ ఆధారంగా గంట్లో పట్టుకున్న పోలీసులు**

హైదరాబాద్,మార్చి4(ఆర్ఎన్ఎ): పనిమనిషిగా ఇంట్లో చేరిన రెండు రోజులకే 9 నెలల చిన్నారిని ఎత్తుకెళ్లిందో రాక్షసి. తల్లిదండ్రులు గమనించి.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు... సీసీ ఫుటేజ్ ఆధారంగా... కొన్ని గంటల్లోనే కేసును ఛేదించారు. జహీరాబాద్‌లో నిందితురాలని పట్టుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారి దొరకడంతో అటు పేరంట్స్, ఇటు పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. కాస్త ఆలస్యమయితే... నిందితురాలు... తప్పించుకునేదని పోలీసులు అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని మాదన్నపేటలో జరిగిందీ కిడ్నాప్. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన షహనాజ్‌ఖాన్ అనే మహిళ... చిన్నారి ఇంట్లో రెండు రోజుల క్రితమే పనికి కుదిరింది. చిన్నారి ఆరోగ్యం సరిగాలేకపోవడంతో... చంచల్‌గూడలోని నర్సింగ్‌హోమ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ సమయంలోనే... చిన్నారి కిడ్నాప్ అయ్యింది. ఇంట్లో పని ముగించుకుని... ఆస్పత్రికి వచ్చిన షహనాజ్‌ఖాన్ ఎవరికీ తెలియకుండా పాపను ఎత్తుకెళ్లింది. చిన్నారి కనిపించకపోవడంతో... వెంటనే పోలీసులను ఆశ్రయించారు తల్లిదండ్రులు. సమీపంలోని సీసీ కెమరాలను పరిశీలించిన పోలీసులు... షహనాజ్‌ఖాన్ పాపను కిడ్నాప్ చేసినట్టు గుర్తించారు. ఆమె అక్కడి నుంచి ఎక్కడెక్కడికి వెళ్లిందని.. సీసీ ఫుటేజ్‌ను పరిశీలించారు. హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో జహీరాబాద్ బస్సు ఎక్కినట్టు గుర్తించారు. వెంటనే జహీరాబాద్ పోలీసులను అప్రమత్తం చేశారు... మాదన్నపేట పోలీసులు. జహీరాబాద్ పోలీసులు వెంటనే... బస్టాండ్ దగ్గరకు చేరుకుని వేచి చూశారు. షహనాజ్‌ఖాన్ ఎక్కిన బస్సు కోసం ఎదురుచూశారు. ఆ బస్సు రాగానే అప్రమత్తమయ్యారు. చిన్నారితోపాటు బస్సు దిగిన షహనాజ్‌ఖాన్‌ను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. కిడ్నాప్ జరిగిన కొన్ని గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు. చిన్నారిని సేఫ్‌గా పేరంట్స్‌కు అప్పగించారు. నిందితురాలు షహనాజ్‌ఖాన్... ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహిళగా గుర్తించారు. అయితే... ఆమె చిన్నారిని ఎందుకు కిడ్నాప్ చేసింది...? ఎక్కడికి తీసుకెళ్లాలని అనుకుంది...? ఆమె వెనుక కిడ్నాప్ ముఠా ఉందా..? అన్న కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు . చిన్నారి క్షేమంగా తమ చెంతకు చేరడంతో తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు. పాప కిడ్నాప్ అయినట్టు వెంటనే గుర్తించడం... త్వరత్వరగా దర్యాప్తు జరగడంతో నిందితురాలిని పట్టుకోగలిగారు. చిన్నారులను కిడ్నాప్ చేసి... వారిని చిత్రహింసలు పెట్టి దివ్యాంగులుగా మారుస్తున్న ఘటన వెలుగుచూసింది. పిల్లలను దివ్యాంగులుగా మార్చి.. వారితో బెగ్గింగ్ చేయిస్తోంది ఈ ముఠా. ఈ మధ్య కాలంలో పిల్లల కిడ్నాప్‌లు ఎక్కువవుతున్నాయని... చిన్న పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచిస్తున్నారు పోలీసులు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# ప్రజాశాంతి పార్టీలో చేరిన బాబూమోహన్




హైదరాబాద్: సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్ ప్రజాశాంతి పార్టీలో చేరారు. కేఏపాల్ సమక్షంలో సోమవారం ప్రజాశాంతి పార్టీ కండువా కప్పుకున్నారు బాబూమోహన్.కాగా ఇటీవలే బాబూ మోహన్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. భవిష్యత్తులో వరంగల్ జిల్లా ఎంపీగా పోటీ చేస్తానని ఆ సయంలోనే బాబూ మోహన్ వెల్లడించారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బాబూ మోహన్ పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరకు ఆయనకు అందోల్ నుంచి బీజేపీ టికెట్ ఇచ్చింది. అయితే ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దామోదర రాజనరసింహ గెలపొందారు. బాబూ మోహన్ మూడో స్థానానికే పరిమితమయ్యారు.

# లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. నలుగురి పేర్లతో తొలి జాబితా..

హైదరాబాద్: త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అభ్యర్థులను ప్రకటించారు. తొలి జాబితాలో నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. కరీంనగర్‌కు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లికి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ స్థానానికి మాలోత్ కవిత పేర్లను ప్రకటించారు.ఆది, సోమవారాల్లో నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో బీఆర్ఎస్ అధినేత వరుస సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికలపై నేతలతో చర్చించి.. అభ్యర్థుల ఎంపికపై అభిప్రాయాలను సేకరించారు. ఈ క్రమంలో ముఖ్యనేతల అభిప్రాయం మేరకు.. సమష్టి నిర్ణయంతో తొలి విడుదతలో నలుగురు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలువబోతున్న అభ్యర్థులకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.








# గోల్డ్ డిజైన్ లో జాన్వీ జివ్వుమనిపిస్తోందే!

జాన్వీకపూర్ కెరీర్ జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్..టాలీవుడ్ అంటూ రెండు భాషల్ని దున్నేస్తుంది. 'దేవర' రిలీజ్ కాకుండానే తెలుగు నాట తనేంటో నిరూపిస్తుంది. మామ్ ఇమేజ్ తో అవకాశాలు దక్కించుకుంటుందా? తన ప్రతిభని గుర్తించి ఇస్తున్నారా? అన్నది తెలియదు గానీ జాన్వీ ఖాతాలో మాత్రం అన్నీ స్టార్ హీరోల చిత్రాలే కనిపిస్తున్నాయి. మామ్ ఇమేజ్ తోనే దక్కించుకుంటుంది? అన్నది ఓ సెక్షన్ ఆడియన్స్ అనుకుంటున్నా? అలా దక్కించుకోవడం అంత సులభమైన విషయం.మామ్ బ్రాండింగ్ ఎంత తన మీద ప్రభావం చూపినా ట్యాలెంట్ లేకపోతే అవకాశాలివ్వరు. ఆ విషయంలో జాన్వీ ముందే అలెర్ట్ అయింది. బాలీవుడ్ లో ప్రూవ్ చేసుకోవడంతోనే ఇక్కడా అవకాశాలు దక్కుతు న్నా యన్నది మరికొంత మంది వాదన. ఆ వాదనలు ఎలా ఉన్నా తెలుగు నాట ఆరంభమే పాన్ ఇండియా చిత్రాలు ఒడిసి పట్టుకోవడం అన్నది అన్నింటిని మించిన గొప్ప అవకాశం . ఇంకా చెప్పాలంటే బాలీవుడ్ కంటే గొప్ప లాంచింగ్ తెలుగులో నే దక్కింది అన్నది వాస్తవం.హిందీలో 'ధడక్' చేసిన సమయంలో అందులో హీరో కొత్తోడు. కానీ తెలుగులో తొలి సినిమానే యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో నటించే ఛాన్స్ అందుకుంది. ఎన్నో సినిమాలు చేసిన అనుభవం ఉన్న స్టార్ సరసన జాన్విని ఎంపిక చేయడం అంటే గొప్ప విషయమే. ఆ సంగతి పక్కనబెడితే జాన్వీ ఫ్యాషన్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. నటిగా మ్యాకప్ వేసుకోవడానికి ముందే అమ్మడు నెట్టింట భారీ ఫాలోయింగ్ సంపాదించింది. తనదైన మార్క్ ఎంపికలతో సోషల్ మీడియాలో దూసుకుపోయింది.నటి అయిన తర్వాత ఆ వేగం ఏ స్థాయికి చేరిందో చెప్పాల్సిన పనిలేదు. తాజాగా అమ్మడు న్యూ డిజైన్ లో తళకులీని పిక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. అందులో అమ్మడు గోల్డ్ కలర్ పొడి డిజైన్ లో తళకు లీనింది. అమ్మడు స్కిన్ టోన్ డ్రెస్ లో కలిసిపోయింది. బ్యాక్ గ్రౌండ్ లోనే అదే కలర్ తో నిడిపోయింది. ఇంకే ముందు పిక్ అంతా గోల్డ్ మయం అయింది. ఈ సెషల్ జాన్వీ పూర్తిగా డ్రెస్ ఎలివేషన్ పైనే దృష్టి పెట్టింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది.



# మా కాళీ.. పీపుల్స్ మీడియా డేరింగ్ ప్రాజెక్ట్

పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ.. ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీలో డిఫరెంట్ కథలను తెరపైకి తీసుకు వస్తున్న ఈ సంస్థ ఒకవైపు చిన్న సినిమాలు మాత్రమే కాకుండా మరొకవైపు పెద్ద హీరోలతో కూడా బిగ్ బడ్జెట్ సినిమాలను నిర్మిస్తోంది. అలాగే అప్పుడప్పుడు ప్రయోగాత్మకమైన సినిమాలు కూడా నిర్మిస్తున్నారు. ఇప్పుడు ఈ సంస్థ నుంచి రాబోయే సినిమాలు ఊహించిన విధంగా ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈరోజు 'మా కాళీ' అనే సినిమాకు సంబంధించిన ఒక ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేశారు. ఇక మోషన్ పోస్టర్లో సినిమాకు సంబంధించిన అంశాలను హైలెట్ చేసే ప్రయత్నం చేశారు. భారత దేశంలోనే బెంగాల్లో చెరిపి వేయబడిన ఒక చరిత్రను సంబంధించిన అంశాలను




చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. సినిమా చాలా సెన్సిటివ్ పాయింట్స్ తో తెరపైకి రాబోతున్నట్లుగా అర్థమవుతోంది. అలాగే సినిమాలో మత ఘర్షణలకు సంబంధించిన అంశాలు కూడా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ లో అయితే ఒకవైపు కాళీమాతను మరొకవైపు బుర్కాతో ఉన్న మహిళను హైలెట్ చేశారు. పోస్టర్ ద్వారానే సినిమాలో రెండు మతాలకు సంబంధించిన పాయింట్స్ ఉంటాయని చెప్పకనే చెప్పేశారు.ముఖ్యంగా మత యుద్ధాలకు సంబంధించిన సంఘటనలను ఈ సినిమాలో చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది.మొత్తానికి మోషన్ పోస్టర్ ద్వారానే సినిమాలు చాలా ఆలోచింపజేసే విధంగా ఉండబోతున్నట్లు క్లారిటీ ఇచ్చేశారు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న ఒక డేరింగ్ డిఫరెంట్ సినిమాగా నిలిచే అవకాశం ఉంది. ఇక ఈ సినిమా లో ప్రముఖ టాలెంటెడ్ హీరోయిన్ రీమాసేన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా అభిషేక్ సింగ్ మరికొందరు స్టార్స్ ముఖ్యమైన పాత్రలలో కనిపించబోతున్నారు.పీపుల్స్ మీటర్ ఫ్యాక్టరీ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకు విజయ్ ఏలకంటి దర్శకత్వం వహించనున్నాడు. ఇక ఈ సినిమాకు అనురాగ్ సంగీతం అందిస్తుండగా ఆచార్య వేణు సినిమాకు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కేవలం ఒక భాషకు పరిమితం కాకుండా సినిమాను పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా విడుదల చేయాలని కూడా చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. చూస్తుంటే ఈ సినిమా హాట్ టాపిక్ గా నిలిచే అవకాశం ఉంది.




# మీ జుట్టు వేగంగా పెరగాలంటే పెరుగులో ఈ పదార్థాలను కలిపి తయారు చేసిన పేస్ట్ని ఉపయోగించండి...!

చుండ్రు మరియు జుట్టు రాలడం వంటి ముఖ్యమైన జుట్టు సమస్యలను సరిచేయడానికి పెరుగు సహాయపడుతుంది. పెరుగులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అదనంగా, పెరుగు మీ చర్మం మరియు జుట్టు ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అదే సమయంలో మనలో చాలా మంది స్ట్రాంగ్ పెరుగు తీసుకోవాలనుకోరు. విటమిన్లు మరియు ఖనిజాల కొరత మానవ జీవితాలకు జుట్టు సమస్యను కలిగిస్తుంది మరియు రుచికరమైన పెరుగు దానిని ఎదుర్కోవటానికి సహాయపడుతుంది. రుచి మాత్రం కాదు, దాని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రమే ముఖ్యమైనవి. మన వంటశాలలలో విరివిగా లభించే ప్రధాన పదార్థం పెరుగు. ఇది విటమిన్లు, ఖనిజాలు మరియు అవసరమైన పోషకాల యొక్క గొప్ప మూలం. ఇది మీ జుట్టును తిరిగి నింపుతుంది మరియు వివిధ జుట్టు సమస్యలతో పోరాడుతుంది. మీ జుట్టు మీద పెరుగు ప్రయత్నించండి. అప్పుడు, మీరు రసాయన జుట్టు చికిత్సలకు తిరిగి రాలేరు. మీరు ఎదుర్కొంటున్న ఏదైనా జుట్టు సమస్యకు ఈ ఆర్టికల్లో ఇవ్వబడిన పెరుగు ఆధారిత ఇంటి నివారణలను చూడండి. చుండ్రు సమస్య మీ జుట్టును ప్రభావితం చేసే చుండ్రును వదిలించుకోవడంలో పెరుగు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. విటమిన్ బి మరియు హెయిర్-ప్రోటీన్లో పుష్కలంగా ఉన్న పెరుగు చికిత్స రెగ్యులర్ వాడకంతో చుండ్రును నయం చేయడంలో సహాయపడుతుంది. ఏం చేయాలి? పెరుగు అవసరాన్ని బట్టి తీసుకోవాలి. మీ జుట్టు మరియు స్కాల్ప్ ను తేమగా చేసుకోండి. అదనపు నీటిని పిండి వేయండి. ఆ తర్వాత, మీ తలకు మరియు జుట్టుకు పెరుగును అప్లై చేయండి. దీన్ని 15-20 నిమిషాలు అలాగే వదిలేయండి. తర్వాత



గోరువెచ్చని నీటితో జుట్టును బాగా కడగాలి. చిన్న వయస్సులో తెల్ల జుట్టు గురించి భయపడవద్దు; పరిష్కారం ఇంట్లోనే ఉంది జుట్టు రాలిపోవుట మెంతులు మరియు పెరుగు రెండింటిలోనూ ప్రోటీన్లు ఉంటాయి. అవి జుట్టును బలపరుస్తాయి. ఇది జుట్టు రాలడాన్ని నివారించడంలో కూడా సహాయపడుతుంది. ఏం చేయాలి? 1 కప్పు పెరుగు, 1/2 కప్పు మెంతులు గింజల పొడి తీసుకోండి. పెరుగు గిన్నెలో మెంతులు గింజల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మీ తలకు మరియు జుట్టుకు అప్లై చేయండి. 10 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత జుట్టును బాగా కడగాలి. ఈ సమస్యలన్నింటికీ బంగాళదుంపలతో పరిష్కారాలు..బ్యూటీ విషయంలో మ్యాజిక్ చేస్తుంది.. జుట్టు పెరుగుదల జామకాయ పొడి జుట్టు మూలాలను బలపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. ప్రోటీన్లు అధికంగా ఉండే పెరుగుతో మిక్స్ చేయడం వల్ల మీ జుట్టు పెరుగుదల ఖచ్చితంగా పెరుగుతుంది. ఏం చేయాలి? ఒక గిన్నెలో 1 టీస్పూన్ పెరుగు మరియు 1 టీస్పూన్ జామకాయ పొడిని కలపండి. మీ తల మరియు జుట్టు మీద మిశ్రమాన్ని వర్తించండి. సుమారు అరగంట పాటు అలాగే ఉంచండి. అప్పుడు షాంపూ మరియు మీ జుట్టు శుభ్రం చేయు. స్మార్ట్ లుక్ కావాలంటే.. కళావతిని ఫాలో అవ్వాల్సిందే...! పొడి జుట్టు కోడిగుడ్డు పచ్చసొనలో ఉండే కాన్సంట్రేటింగ్ ప్రాపర్టీస్ మిక్స్ చేసి పెరుగును ఉపయోగించడం వల్ల జుట్టుకు మేలు జరుగుతుంది. ఇది జుట్టును బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. అవసరమైన విటమిన్లు పుష్కలంగా ఉండటం వల్ల గుడ్డులోని పచ్చసొన తేమను మరియు జుట్టుకు హానిని నివారిస్తుంది. ఏం చేయాలి? 1 కప్పు పెరుగు, 1 గుడ్డు పచ్చసొన బాగా మిక్స్ చేసి పేస్ట్ లాగా తీసుకోవాలి. ఈ సున్నితమైన పేస్ట్ని మీ జుట్టుకు అప్లై చేయండి. దీన్ని 20-25 నిమిషాలు అలాగే ఉంచండి. అప్పుడు షాంపూ మరియు మీ జుట్టు శుభ్రం చేయు. శిరోజాలను శుభ్రపరుస్తుంది ప్రోటీన్లు పుష్కలంగా ఉండే గుడ్లు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ మీ స్కాల్ప్ ను శుభ్రపరుస్తుంది మరియు చిన్న మచ్చలను తగ్గిస్తుంది. ఏం చేయాలి? 1 కప్పు పెరుగు 1 గుడ్డు రోజ్మేరీ నూనె యొక్క కొన్ని చుక్కలు గుడ్డును ఒక గిన్నెలోకి పగలగొట్టి మృదువైనంత వరకు కొట్టండి. పెరుగు మరియు రోజ్మేరీ నూనె వేసి బాగా కలపాలి.

# ఎన్టీఆర్ బామ్మర్ది.. 'ఆయ్' అండి!

ఎన్టీఆర్ బామ్మర్ది నార్నే నితిన్ కెరీర్ మొదట్లోనే కొన్ని డిఫరెంట్ సినిమాలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తూ ఉన్నాడు. మొదట్లో అతను స్టార్ట్ చేసిన ఒక రెండు మూడు సినిమాలు చర్చల దశలోనే వాయిదా పడ్డప్పటికీ ఇప్పుడు సెట్ చేస్తున్న సినిమాలు మాత్రం వెంటవెంటనే విడుదల కావడానికి సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే అతను సీతార ఎంటర్టైన్మెంట్స్ లో వచ్చిన మ్యాడ్ సినిమాతో మంచి గుర్తింపు అందుకున్నాడు. ఇక అతడి నుంచి నెక్స్ట్ రాబోయే సినిమాను గీత ఆర్ట్స్ అనుబంధ సంస్థ ఉం2 టు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇక సినిమా ప్రమోషన్స్ విషయంలో వేగాన్ని పెంచిన చిత్ర యూనిట్ టైటిల్ ను చాలా ఫన్నీగా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. అంతేకాకుండా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయిన ఫన్నీ మీమ్స్ ను కూడా టైటిల్ తో పాటు హైలెట్ చేయడం విశేషం. . హీరోయిన్ భలే సమాధానం అంజి కంచిపల్లి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ప్రమోషన్ వీడియోలో నిర్మాత బన్నీ వాసు టైటిల్ గురించి దర్శకుడిని అడుగగా 'ఆయ్' అంటూ సరదాగా సమాధానం ఇస్తాడు. దీంతో టైటిల్ చెప్పకుండా ఆయ్ అంటారేంటి అని నిర్మాత మళ్లీ హీరో హీరోయిన్ కి కూడా ఫోన్ కనెక్ట్ చేయగా అప్పుడు దర్శకుడు అదే తరహా సమాధానం ఇస్తాడు. ఇక అందరూ కన్ఫ్యూజ్ అవ్వగా హీరోయిన్ క్యూట్ గా అడగడంతో ఆయ్ అనేదే అసలు టైటిల్ అని దర్శకుడు చెబుతాడు. గోదావరి లో బాగా పాపులర్ అయిన లోకల్ వర్డ్ ఆయ్ గురించి తెలుగు వారికి ఇప్పటికే చాలా సినిమాలలో రుచి చూపించారు. ఎంతో సరదాగా ఉండే ఈ పదాన్ని టైటిల్ గా ఎంచుకోవడం నిర్మాత మెచ్చుకోవడం వంటి అంశాలు ఈ ప్రమోషన్ వీడియోలో హైలెట్ గా నిలిచాయి. నితిన్ కు జోడిగా సారిక నయన్ నటిస్తోంది. క ఉం2 పిక్చర్స్ లో రూపొందుతున్న ఈ సినిమాకు అల్లు అరవింద్ సమర్పకులు కాగా బన్నీ వాసు, విద్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇక సమ్మర్ లోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాత బన్నీ వాసు క్లారిటీ ఇచ్చేశారు. ఇక సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫర్ గా వర్క్ చేయగా రామ్ మిరియాల ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. మరి ఈ సినిమా నార్నే నితిన్ కు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ ని ఇస్తుందో చూడాలి.

# హైదరాబాద్కు ఆస్ట్రేలియా కెప్టెన్లతో విడదీయలేని అనుబంధం.. కమిన్స్ ఆ మ్యాజిక్ రిపీట్ చేస్తాడా..?



రాబోయే ఐపీఎల్ సీజన్కు గాను సన్ రైజర్స్ హైదరాబాద్.. కొత్త కెప్టెన్ను ప్రకటించింది. ఇటీవలే ముగిసిన ఐపీఎల్ వేలంలో ఏకంగా రూ. 20.50 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన పాట్ కమిన్స్ను సారథిగా నియమించింది. దక్షిణాఫ్రికాలో సన్ రైజర్స్ అనుబంధ ఫ్రాంచైజీ సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్కు బ్యాక్ టు బ్యాక్ ట్రోఫీలను అందించిన మార్క్రమ్ను ఐపీఎల్లో సారథిగా తప్పించి కమిన్స్కు పగ్గాలు అప్పగించింది. కమిన్స్ సన్రైజర్స్కు సారథిగా నియమితుడవడంతో హైదరాబాద్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఆస్ట్రేలియా కెప్టెన్లతో హైదరాబాద్ ఫ్రాంచైజీకి విడదీయరాని అనుబంధం ఉంది. ఐపీఎల్లో ఇంతవరకు హైదరాబాద్కు రెండు సార్లు ట్రోఫీని (ఒకసారి డెక్కన్ ఛార్జర్స్, మరోసారి సన్ రైజర్స్) అందించింది ఆసీస్ ఆటగాళ్లే..ఐపీఎల్ ప్రారంభమైన కొత్తలో ఈ లీగ్లో భాగమైన డెక్కన్ ఛార్జర్స్కు సారథిగా ఆస్ట్రేలియా సారథి ఆడమ్ గిల్క్రిస్ట్ ఉండగా.. 2009లో హైదరాబాద్ ట్రోఫీని నెగ్గింది. ప్రస్తుతం టీమిండియా సారథి రోహిత్ శర్మ అప్పుడు డెక్కన్ ఛార్జర్స్ టీమ్ మెంబర్. ఆ సీజన్ తర్వాత హైదరాబాద్ అభిమానులు ఐపీఎల్ ట్రోఫీ కోసం ఏడేండ్లు వేచి చూడాల్సి వచ్చింది.ఏడేండ్ల ఎదురుచూపులకు మరో ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ తెరదించాడు. 2016లో సన్ రైజర్స్ హైదరాబాద్ (డెక్కన్ ఛార్జర్స్ అప్పటికే ఈ లీగ్ నుంచి వైదొలిగింది) కు సారథిగా నియమితుడైన వార్నర్ భాయ్.. ఆ ఏడాది ఐపీఎల్ ట్రోఫీపై భాగ్యనగరం పేరును సువర్ణాక్షరాలతో లిఖించాడు. వార్నర్ అయితే హైదరాబాద్ అభిమానుల ఆరాధ్య ఆటగాడు అయ్యాడు. మనదేశం కాకపోయినా వార్నర్ను ఇక్కడి ఫ్యాన్స్ అంతా వార్నర్ భాయ్ అని ప్రేమగా పిలిచేవారు. అతడు కూడా అంతే ప్రేమ చూపించేవాడు.

# ఈ రోజుతో రెండేండ్లు డాడీ.. ఎప్పటికీ నిన్ను ప్రేమిస్తూనే ఉంటా

షేన్ వార్న్.. ఈ పేరు వినగానే ప్రపంచ క్రికెట్లోని మేటి బ్యాటర్లు సైతం వణికిపోతారు. తన అంతుచిక్కని బౌలింగ్తో రికార్డులు బద్ధలు కొట్టిన వార్న్( అనతికాలంలోనే గొప్ప స్పిన్నర్గా పేరొందాడు. ఆస్ట్రేలియా జట్టును పలుమార్లు ఒంటిచేత్తో గెలిపించిన ఈ స్పిన్ దిగ్గజం కన్నుమూసి ఈ రోజు(మార్చి 4)తో రెండేండ్లు కావొస్తోంది.ఈ లెజెండరీ బౌలర్ వర్థంతి సందర్భంగా అతడి కూతురు బ్రూకీఎమోషనల్ పోస్ట్ పెట్టింది. అందులో తండ్రితో తన అనుబంధాన్ని, చిన్నప్పటి రోజులను ఆమె గుర్తుచేసుకుంది. 'ఈ రోజుతో రెండు సంవత్సరాలు డాడీ. నువ్వు లేకుండా చాలా ఆలస్యంగా, చాలా వేగంగా గడిచిన రెండు ఏండ్లు ఇవి. ఇప్పటికీ నువ్వు మాతోనే ఉన్నావనే ఫీలింగ్ ఉంది. టీవీలో వచ్చే పీకీ బ్లైండర్స్ క్రైమ్ డ్రామా కొత్త సీరీస్ గురించి కబుర్లు చెప్పుతున్నట్టే అనిపిస్తోంది. కానీ, నువ్వు లేకుండా జీవితం చప్పగా తోస్తోంది.అయినా సరే మేము.. నువ్వు ప్రతిరోజు గర్వపడేలా చేస్తున్నాం. నిన్ను ఎంతో మిస్ అవుతున్నా. నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటా' అని బ్రూకీ తన పోస్ట్లో రాసుకొచ్చింది. ఆ పోస్ట్ చూసిన వార్న్ అభిమానులంతా చెమర్చిన కళ్లతో వార్న్ వీ మిస్ యూ అంటూ కామెంట్లు పెడుతున్నారు.కెరీర్కు వీడ్కోలు పలికిన తర్వాత కామెంటేర్గా రాణించిన వార్న్ 52 ఏండ్ల వయసులో ప్రాణాలు విడిచాడు. థాయ్లాండ్లోని ఓ రిసార్ట్లో 2022 మార్చి 4వ తేదీన గుండెపోటుతో అక్కడికక్కడే కన్నుమూశాడు. ఆసీస్ క్రికెట్కు ఎనలేని గుర్తింపు తెచ్చిన వార్న్ను ఆ దేశ బోర్డు అరుదైన గౌరవం కల్పించింది. మెల్బోర్న్ క్రికెట్ మైదానం(ఓఅఉ)లో అతడి బౌలింగ్ చేస్తున్నట్టు ఉన్న నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసింది.అరంగేట్రం సిరీస్లోనే వార్న్ 'బాల్ ఆఫ్ ది సెంచరీ'తో సంచలనం సృష్టించాడు. ఓల్డ్ ట్రఫోర్డ్ స్టేడియంలో జరిగిన యాషెస్ సిరీస్లో తన ఓవర్ తొలి బంతికి వార్న్ మైక్ గాటింగ్ను బౌల్డ్ చేశాడు.

## నివాస ప్రాంతాల సమీపంలో ఉండే మద్యందుకాణాల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.

**పి పద్మినిస్టేట్ ఎస్సి మోర్చా సోషల్ మీడియా ఇంచార్జ్..**

శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : అల్వాల్ సర్కిల్ లోని పలుప్రాంతాల్లో మహిళలు, పిల్లలు నివాస ప్రాంతాలకు సమీపంలో ఉండే మద్యందుకాణాల



వల్ల తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. కొన్ని షాపులునిబంధనలను ఉల్లంఘించడం, డబల్ పర్మిట్ రూమ్స్ వల్ల పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోంది. మద్యం దుకాణాలు చుట్టూ మందుబాబులు నిత్యంతిరుగుతుండటంతో మహిళలు, పిల్లలు వీధుల్లో వెళ్ళేందుకుభయం దోళనకుగురైతున్నారు. ఇలాంటిమద్యం దుకాణలో టాయిలెట్ సదుపాయంలేదు. దీంతో మందుబాబులు బహిరంగ ప్రదేశాల్లలో కూడా మద్యం సేవిస్తున్నఅధికారులుపట్టించుకోవడం లేదు.కఠినపరిస్థిఏర్ప డుతున్నాయి. ఎక్సైజ్ శాఖఅధికారులుడబల్ పర్మిట్ రూమ్స్ ను పరిశీలించిషాపులపైచర్యలు తీసుకోవాలి. నిబంధనల ప్రకారం టాయిలెట్ సదుపాయాలుకల్పించేలాచూడాలి. రాష్ట్రంలో మహిళలు, పిల్లలుసురక్షిత వాతావరణం లో నివసించేలాచూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.కేవలం పర్మిట్ సిస్టమ్ను అమలు చేయడమేకాకుండా, మహిళలు, పిల్లలకు ఎలాంటిఇబ్బంది కలగకుండా చూడాలని పి పద్మినిస్టేట్ ఎస్సి మోర్చా సోషల్ మీడియా ఇంచార్జ్తెలిపారు.

## "అనిమల్ పార్క్" మండి రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద..





శ్రీ ప్రస్థానం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రతినిధి : సుచిత్రా చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన "అనిమల్ పార్క్" మండి రెస్టారెంట్ ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గారు మాట్లాడుతూ వినూత్న భరితంగా సరికొత్త రీతిలో ఏర్పాటుచేసిన "అనిమల్ పార్క్" మండి రెస్టారెంట్ వినియోగదారులను ముఖ్యంగా చిన్నపిల్లలను విశేషంగా ఆకట్టుకుంతుందని, వినూత్న రీతిలో ఏర్పాటుచేసిన ఈ రెస్టారెంట్ సరికొత్త రుచులను అందిస్తూ మంచి పేరును గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో 132 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, పలు డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠ మహేశ్వర స్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట కు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి..



శ్రీ ప్రస్థానం మేడ్చల్ జిల్లా ప్రతినిధి : నాగారం మున్సిపాలిటీ పరిధి లోని సూర్య ఎంక్లేవ్ కాలనీలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట మరియు శ్రీ కంఠ మహేశ్వర స్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొనడం జరిగింది.

## చామకూర మల్లారెడ్డిమేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు

శ్రీ ప్రస్థానం మేడ్చల్ జిల్లా ప్రతినిధి : మేడ్చల్ జిల్లా లోనీ గౌడవెల్లి గ్రామ పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జాతర సందర్భంగా జరిగిన కళ్యాణోత్సవం, బోనాల కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.స్వామి వారిని దర్శనం చేసుకోవడం జరిగింది.



# రాష్ట్రంలో వందశాతం పోలియో చుక్కలు వేయించాలి..!?

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహా?**

**జోగిపేటలో పల్సపోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి**

శ్రీ ప్రస్థానం అందోలు,నియోజకవర్గం ప్రతినిధి :-రాష్ట్రంలో వందశాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం జోగిపేటలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పల్సపోలియో కార్యక్రమాన్ని జ్యోగి వెలిగించి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. పోలియో చుక్కలు వేయించడంలో చిన్నారుల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి అన్నారు. ఆరు గ్యారంటీల్లో నాలుగు అమలు చేసాము..! రాష్ట్రంలో వందశాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖా మంత్రి సి.దామోదర్ సి. దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం జోగిపేటలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జ్యోగి వెలిగించి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.0?5 సంవత్సరాల వయస్సున్న ప్రతి ఒక్క చిన్నారులకు తప్పకుండా పోలీయోచుక్కలను వేయించాలని మంత్రి ఆదేశించారు.



ఆరు గ్యారంటీల్లో నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసామని మంత్రి అన్నారు. మహిళలకు ఆర్టీసీబస్సులో ఉచిత ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ,ఆరోగ్యశ్రీ పదిలక్షలకు పెంపు, గృహజ్యోతి,పథకాలను అమలు చేస్తున్నామన్నారు. 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కూడాప్రారంబించబోతున్నామని అన్నారు. ఇచ్చినహామిలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో: జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్పోలియో కార్యక్రమంలో మంత్రి దామోదర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులను మంత్రి అభినందించారు. జోగిపేట పట్టణంలోని గృహ జ్యోతి లబ్దిదారులకు ఉచిత విద్యుత్ పంపిణీకి సంబంధించి జీరో బిల్లును అందజేశారు. లబ్దిదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంబులెన్స్ ను ప్రారంభించిన మంత్రి : జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఆర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీదేవి, చైల్డ్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ సుధీర, డీసీహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి, ఆర్బీఎస్కే డాక్టర్ శ్రీనాథ్, చైల్డ్,హెల్త్ రాష్ట్ర అధికారి భానుకిరణ్, డబ్ల్యూహెచ్ఓ సందీపా పాటిల్, డీఐఓ శశాంక్ దేశ్పాండే, యునిసెఫ్ కన్సల్టెంట్ సంబంధించిరవినాయుడు, ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీధర్,ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేశ్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, ఆర్డీఓ పాండు, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు చిట్టిబాబు,సురేందర్ గౌడ్, డాకూరి శంకర్, రంగ సురేష్, హరికృష్ణగౌడ్, రేఖా ప్రవీణ్ గౌడ్, దుర్గేష్, కే.నాగరాజు, చందర్ నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ పద్మనాభరెడ్డి, సొసైటీ చైర్మన్ నరేందర్రెడ్డి, వెస్ చైర్మన్ హన్మాండ్లు, మాజీ ఎంపీటీసీ డీజీ వెంకటేశం, సీడీసీ మాజీ డైరెక్టర్ ఎం. జగన్ మోహన్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బాడీ బిల్డర్స్ నూతన కమిటీ ఏర్పాటు




శ్రీ ప్రస్థానం మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి : అల్వాల్ :- బాడీ బిల్డర్ అన్న నూతన కమిటీ ఏర్పాటు చేశారు బిల్ బాడీ బిల్డర్ మరియు ఫిట్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిల్డర్ల అసోసియేషన్ మెంబర్లంతా పాల్గొని బాడీ బిల్డర్ గా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించిన వ్యక్తులు లంచం తీసుకోకుండా నిజాయితీగా కష్టపడే తత్వం కలిగి ఉంటారు. ఎందుకంటే

**నూతన కమిటీ నవీన్ నియమించారు.**

**నూతన కమిటీ ప్రధాన కార్యదర్శి జార్జ్ నియమించారు.**

**స్పోర్ట్స్ మాన్ టాలెంటును ప్రోత్సహించడం ధ్యేయంగా ముందుకు సాగుతాం.**

వారు అనునిత్యం ఆ స్థాయికి రావడానికి ఎన్నో రోజులు కష్టపడాల్సి వస్తుంది కాబట్టి బాడీ బిల్డర్స్ ఎప్పుడైనా నీతి నిజాయితీగా ఉంటారు. జీమ్ చేయడం వల్ల బాడీ చాలా దృఢంగా ఉంటుంది అలాగే మెంటల్ గా చాలా స్ట్రాంగ్ గా ఉంటారు. స్పోర్ట్స్ మాన్ లోని ప్రతిభను దేశ చరిత్రకు తెలియకుండా ఎంతోమంది దుర్మార్గులు అడ్డుపడుతూ ఉన్నారు అలాంటి వారిని ఎదుర్కొంటూ. ఎంతో సామర్థ్యం ఉన్న స్పోర్ట్స్ మాన్ ప్రోత్సహిస్తూ వారిని అన్ని రకాలుగా ఆదుకుంటూ వారిని మంచి స్థాయిలో నిలపెట్టేందుకు నా సహా శక్తుల నేను కృషి చేస్తానని నూతన కమిటీ ప్రధాన కార్యదర్శి జార్జ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రంగారెడ్డి మరియు మేడ్చల్ జిల్లా బాడీ బిల్డర్ ఫిట్నెస్ బృందం 134 డివిజన్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చిన జిన్నారం మండల్ బిజెపి అధ్యక్షుడు కాపు జగన్ రెడ్డి

శ్రీ ప్రస్థానం న్యూస్ పటాన్చెరురేపు ఉదయం 9 గంటలకు మన ప్రియతమ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పటాన్చెరు భారీ బహిరంగ సభకు వస్తున్న శుభ సందర్భంగా బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులకు రెండు చేతులు జోడించి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్న అని కొత్త కాపు జగన్ రెడ్డి జిన్నారం మండల్ బిజెపి అధ్యక్షుడు పిలుపునిచ్చారు.



## సదాశివపేట పురపాలక సంఘం నూతన చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికైన అపర్ణ శివరాజ్ పాటిల్

శ్రీ ప్రస్థానం ప్రతినిధిసంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 26 వ వార్డు కౌన్సిలర్ అపర్ణ శివరాజ్ పాటిల్ నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు గత నెల ఫిబ్రవరి 9న 22 మంది కౌన్సిలర్లతో గత చైర్మన్ పదవికి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు దీంతో ఆర్డిఓ వసంత కుమారి అధ్యక్షతన నూతన చైర్మన్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు



## కార్పొరేటర్ శ్రవణ్ దృష్టికి స్కూల్ హెడ్ మాస్టర్ పలు సమస్యలను.. ఆరా తీసిన నేరేడ్మెట్ సిఐ

శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : నేరెడ్మేట్ ప్రభుత్వ పాఠశాల లో స్కూల్ హెడ్ మాస్టర్ మరియు పూర్వ విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ దృష్టికి స్కూల్ హెడ్ మాస్టర్ పలు సమస్యలను తీసుకు రావడం జరిగింది.ముక్యంగా బోర్ పని చేయకపోవడం, రాత్రి పూట గస్తీ లేక తాగు బోతులు రావడం, గోడ సరిగా లేకపోవడం, టాయిలెట్స్ బాగా లేకపోవడం తదితరులు సమస్యలు చర్చకు రావడం జరిగింది.వెంటనే నేరెడ్మేట్ సి ఐ తో మాట్లాడి గస్తీ కోసం ఏర్పాటు చేయడం, మన ఊరు మన బడి అధికారులతో మాట్లాడటం జరిగింది.నిధుల లేమి తో పనులు ముందుకు సాగనందున పూర్వ విద్యార్థులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి స్కూల్ బాగు కోసం దాతల సహకారం కోరాలని నిర్ణయించటం జరిగింది.ఈ రోజు నేరెడ్మేట్ ప్రభుత్వ పాఠశాల లో స్కూల్ హెడ్ మాస్టర్ మరియు పూర్వ విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ దృష్టికి స్కూల్ హెడ్ మాస్టర్ పలు సమస్యలను తీసుకు రావడం జరిగింది.ముక్యంగా బోర్ పని చేయకపోవడం, రాత్రి పూట గస్తీ లేక తాగు బోతులు రావడం, గోడ సరిగా లేకపోవడం, టాయిలెట్స్ బాగా లేకపోవడం తదితరులు సమస్యలు చర్చకు రావడం జరిగింది. వెంటనే నేరెడ్మేట్ సి ఐ తో మాట్లాడి గస్తీ కోసం ఏర్పాటు చేశారు.

## నీలం మధు ముదిరాజ్ అన్న గారిని మల్లన్న జాతరకు ఆహ్వానించిన ఉట్ల యాదవ సంఘం

శ్రీ ప్రస్థానం న్యూస్ పటాన్చెరుజాతరకు 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్జిన్నారం,



ఉట్ల జిన్నారం మండలం ఊట్ల గ్రామ మల్లన్న జాతరకు ముఖ్యఅతిగా రావాలని ఆహ్వానం పలికిన ఉట్ల యాదవ సంఘం సభ్యులు అదేవిధంగా జాతర కార్యక్రమానికి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు జుర్రు శ్రీశైలం యాదవ్ వనం మల్లేష్ యాదవ్ జుర్రు పర్వతాల యాదవ్ బత్తుల సత్యనారాయణ వనం లక్ష్మణ్ యాదవ్ బత్తుల మహేష్ యాదవ్ వనం నరసింహులు యాదవ్ కాంగ్రెస్ నాయకులు మన్నే రఘు వీరబోయిన సాయికుమార్ చింతలచెరువు బిక్షపతి సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## అధికారులు నిర్లక్ష్య వైఖరికి కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారు.






శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన స్పందించని అధికారులు.మర్రి రాజశేఖర్ రెడ్డి మా ఎమ్మెల్యే అని మాకు ఇప్పటి వరకు తెలియదని చెప్పిన బిజెపి నాయకులు.ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించాడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇప్పుడు కనుమరుగయ్యాడు.అల్వాల్ మున్సిపాలిటీ పరిధిలో గల మచ్చ బొల్లారం అల్వాల్ హిల్స్ సిటిజన్ కాలనీ ఇంకా ఎన్నో ప్రాంతాలలో డ్రైనేజీ నీళ్లు పొంగిపొర్లతో ఏర్లపారుతో ఉన్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అలాగే రోడ్లు కూడా సక్రమంగా వేయటం లేదు అని వారి నిర్లక్ష్య వైఖరి విధానాన్ని తీవ్రంగా విమర్శించారు బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు ఇప్పటికైనా అధికారులు నిద్రలో నుండి మేలుకొని ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆ సమస్యలను నిర్మూలించి మాకు కాలనీకి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన బిజెపి నాయకులు కార్యకర్తలు వెంటనే మున్సిపాలిటీ అధికారులు మరియు సిబ్బంది సత్వరమే సమస్యల నిర్మూలన అధికారులు పూనుకోవాలని లేదంటే మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న అధికారి కూడా రానివ్వకుండా చేస్తామని హెచ్చరించారు బిజెపి నాయకులు.

## ఉచిత కరెంట్ బిల్లు చరిత్రాత్మకం

**-కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్**



నర్సాపూర్ (ప్రస్థానం ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ పేద ప్రజలకు మధ్య ఇల్లు సొంత ఇంటి వారికి తారతగ్నం లేకుండా 200 యూనిట్ల లోపు వాడే వినియోగ దారులకు ఉచిత విద్యుత్ అందించటం చరిత్రత్మకమని నర్సాపూర్ నియోజకవర్గ ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ పేర్కొన్నారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో విద్యుత్ సిబ్బందితో కలిసి విద్యుత్ వినియోగదారులకు జీరో కరెంటు బిల్లు రిసిప్ట్ అందజేశారు. అశోక్ మాట్లాడుతూ గృహ అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీరో బిల్లుతో ప్రతి కుటుంబానికి విద్యుత్ అవసరం తీరుతుందని ప్రతి కుటుంబానికి కరెంటు అందుతుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అమలు పరచడం సంతోషకరమన్నారు. అంతేకాకుండా 6 గ్యారంటీల అమలు దిశగా ప్రభుత్వం ముందుకు పోవడం గర్వపడుతున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం నిరుపేదలకు ఆరోగ్యశ్రీ సేవలు అందించం 500లకే గ్యాస్ సిలిండరు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరిగిందనీ పేర్కొన్నారు.

## కండ్లకోయ ఐటీ పార్క్ శంకుస్థాపన వేదిక పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి..

శ్రీ ప్రస్థానం మేడ్చల్ జిల్లా ప్రతినిధి : ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం,మేడ్చల్ నియోజకవర్గంలోని కండ్లకోయలో బహుళ ప్రయోజనాలతో ఐటీ పార్కు శంఖుస్థాపన వేదిక కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757